## శ్రమదావనం



# దాహం కై తాయారమ్మ!

**ఎండ** నిప్పులు చెరుగుతోంది.

ఎండలో రోళ్ళు పగులుతాయన్న మాట నిజమయ్యేలా ఉంది.

సూరీడు నడినెత్తి కొచ్చాడు.

ఆ నగరంలోని రాచబాట ఎండ వేడిమికి నల్లగా మెరిసిపోతోంది. అక్కడక్కడ తారు కరిగి జీళ్ళ పాకంలా అంటుకుంటోంది.

ఒకటే ఆరా వాహనాలు కదిలి పోతున్నాయి. బక్కచిక్కిన రిక్షావాళ్ళు చెమటలు కక్కుకుంటూ బళ్ళను లాగుతున్నారు.

''కిక్'' మన్న సోడా శబ్దాలు, ఐసు బళ్ళ గణగణాలు.

ప్రతి జీవికీ ఎండ బారి నుంచి తప్పించుకోవాలన్న తపన.

ఆ ఎండలో ఆ రాచబాటలో నడుస్తోంది బుల్లితల్లి. ఐదేళ్ళ బుడ్డిగాడి చెయ్యిపుచ్చుకుని నడుస్తోంది.

రోడ్డు కాలి కాళ్ళు బొబ్బలెక్కుతున్నాయి. బుడ్డిగాడు గునుస్తున్నాడు.

''ఉంగ్రడా!'' అంటూ కసురుకుంటోంది. నాలుగడుగులు నడిచి వో పాతగుడ్డ నేలమీద పరిచి కొంతసేపు నిలబడుతోంది బుడ్డిగాడితో సహా.

''వోలమ్మ దప్పికవుతున్నాదే!'' బుడ్డిగాడు రొద పెడుతున్నాడు.

ఏమీ పాలుపోవడం లేదు బుల్లితల్లికి. ఎండ చూస్తే మహా లావుగా ఉంది.

అసలు బుల్లి తల్లికి ఈ ఎండా, వానా, గాలీ అనేవి లెక్కలేవు.

ఎందుచేతనంటే?

ఆమె ముష్టిది!''

ముషిలోనే పుట్టింది. ముష్టిలోనే పెరిగింది. ముష్టిలోనే జీవిస్తోంది.

బుల్లి తల్లికి నీరసంగా ఉంది. కళ్ళు బైర్లుకమ్ముతున్నాయి. పొద్దుటనుంచీ పచ్చి మంచినీళ్ళయినా నోట పొయ్యలేదు. ఆమె ఆకలికి అలవాటుపడింది. నాలుగేసి రోజులు పస్తులున్న సమయాలున్నాయి.

కాని దప్పికలేకపోతే ఎలా?

తను ఓర్చుకుంటాది. గుంటడు ఎర్రెత్తిపోతున్నాడు.

అమ్మా దప్పిక.''

తనమీద తనకు కోపం వచ్చింది బుల్లి తల్లికి. ''ఈడి నోలోటి ఒక్కపాలి ఉంగ్రడా గుంటడా!'' అలా నసెడతన్నావు అంటూ మళ్ళా కసురుకుంది.

బుడ్డిగాడి నాలుక పిడుచ కట్టుకుపోతోంది. గొంతెండి పోతోంది. కాళ్ళు తేలిపోతున్నాయి.

''ఓలమ్మో నీళ్ళే!'' మళ్ళా అరిచేడు.

''ఎందుకురా అలా ఇదయిపోతున్నావు?' ''నాలుగడుగులేత్తే వోర్నేనా అడిగిత్తా!''


''నాన్న శ్చేనే!'' క్రిందపడి దొర్లపొగేడు బుడ్డిగాడు.

''ఎట్రా నీ పొగరు?'' అంటూ దభీదభీ మని రెండుబాది వాణ లేవదీసి నడిపించసాగింది.




ఈ ఉత్పత్తి శక్తిని రెండింతలు కావించేందుకై
మద్రాసు రిఫైనరీని మరింత వైశాల్యం చేసే నిర్మాణం
ఇప్పుడు కొనసాగుతూంది.

1984వ సంవత్సరం ఆఖరులోగా రిఫైనరీ వారు
తమ వంట గ్యాసు ఉత్పత్తిని మూడింతలు చేసి
లక్షలకొద్దీ గృహిణుల చిరునవ్వులకి దోహదం చేస్తారు.




maa (S) MRL 8238 TEL

MRL

**మద్రాసు
రిఫైనరీ
లిమిటెడ్**

జాతీయ లక్ష్య సాధనకై
నడుంకట్టుకున్నది.




వాడికే కాని కళ్ళుంటే వాడి కళ్ళల్లో కదలాడే భావం అర్థం అయ్యిండేది బుల్లితల్లికి.

కాని బుడ్డిగాడు గుడ్డివాడు.

వాడికి రాత్రీ పగలూ, ఇల్లూ వూరూ అన్నీ ఒక్కలాగే కనిపిస్తాయి.

నాలుగు రోడ్ల కూడలి లోకి వచ్చింది బుల్లితల్లి.

వేల్లాడిపోతున్నాడు బుడ్డిగాడు. అక్కడే దొ బట్టలషాపు ముందు, కిల్లీ బడ్డీ పక్కగా ఉన్న నీడలో గుడ్డ పరచి కూచోపెట్టింది బుడ్డగాణ్ణి.

పిడికెడుమెతుకులు అక్కరలేదుకాని, పుడిసెడు నీళ్ళు కావా లిప్పుడు.

ఎందర్నో నీళ్ళడిగింది.

ముష్టివాళ్ళను మనుషులుగా గుర్తించని ఎందరో తిట్టారు.

"బాబూ ధర్మం." ఓ అయిదు పైసలుంటే ఐసు నీళ్ళిస్తాడు ఐసు బండీ వాడు.

పొద్దుటినించీ ఒక పైసా కూడా వేసే ధర్మాత్ముడు లేకపోయాడు.

ఐసు బండీవాడి గంటల శబ్దాన్ని ఆశగా వింటున్నాడు బుడ్డిగాడు.

"బాబూ ఒక్క ఐదు పైసలు ధర్మం సెయ్యండి" గుంటడు దప్పికతో సత్తన్నాడు.

"ఏ పంపునీళ్ళో పట్టరాదూ!"

"ఐసు నీళ్ళే కావల సొచ్చాయా?" షాపువాడు గట్టిగా కసిరాడు.

పంపునీళ్ళు తమలాంటి వాళ్ళకి కాదని ఈళ్ళకేటి తెలుసు" అక్కడా తగాదాలే! డబ్బా పడితే ఏ తల్లయినా కుసిన్ని నీళ్ళు పోత్తాది లేకుంటేలేదు.

అయినా మున్సిపాలిటీ వోళ్ళకి ఏం పొయ్యేకాలమో? మూడురోజుల్లై పంపులు బందుసేసేసినారు.

బుడ్డిగాడి నోట్లోంచి మాటలు రావడం లేదు.

బుల్లి తల్లి కడుపు దేవినట్టయ్యింది.

"ఈ గుంటడు తనలాంటి దాని కడుపు నెందుకు పుట్టాడు?" దప్పిక కూడా తీర్చలేని ముష్టితల్లి తను.

"తనేం బిడ్డలు కావా లనుకుందా?" ఆమాటకొస్తే బుల్లితల్లికి పెళ్ళే కాలేదు.

వో నైట్ డ్యూటీ పోలీసు ధర్మమా అని వో బిడ్డకు తల్లి అయ్యింది.

ధర్మాసుపత్రిలో బిడ్డను కని పుట్టగానే కళ్ళు పొడిచింది తన ముష్టికి వారసుడిగా.

"గుడ్డోడయితే డబ్బు లెక్కువ ఒత్తాయే, బుల్లీ!" అంటారు తోటి ముష్టోళ్ళు.

తను మొదట్లో గొప్పే అనుకుంది ఆ మాట. కాని గుడ్డోళ్ళకు కూడా ధర్మం చెయ్యని పాపాత్ములే ఉన్నా రీ లోకంలో.

బుల్లి తల్లికి మరి బిడ్డలు లేరు.

వయస్సు ముప్పై వుంటాయి.

ముష్టివాళ్ళ నీతిని కొల్లగొట్టే ఎందరో నీచులూ, కిరాతకులూ, ఆమెను తమ కబంధ హస్తాలలో బంధించారు.

కాని కడుపుకి తిండిమాత్రం లేదు.

తాగడానికి నీళ్ళులేవు.

బుడ్డిగాడు మూలుగు తున్నాడు.

తల్లి మనస్సు ఏడుస్తోంది.

"సాయంత్రం ఎర్రచెరువు కెళ్తేకాని నీళ్ళు దొరకవు" అక్కడికి ఎర్రచెరువు రెండుమైళ్ళుంటుంది. తమలాంటి ముష్టోళ్ళ దప్పిక తీర్చేది ఆ ఎర్ర చెరువు మాత్రమే.

ఆ చెరువు గట్టుమీద ఒండుకుతిని ఏ సత్రపు అరుగు మీదో పడుక్కుంటూ ఉంటారు తమలాటోళ్ళు.

బుల్లితల్లి అందరి దగ్గరికీ వెళ్ళి చెయ్యి చాస్తోంది. తెల్లారి లేచిన వేళ ఒక్క పైసా అయినా పడలేదు చేతిలో.

నిస్సహాయంగా నిలబడింది బుల్లితల్లి.

ఇంతలో వో కారు వచ్చి ఆగింది బట్టల షాపు ముందర. అందులోంచి వో సీతాకోక చిలుక దిగింది. ఐదేళ్ళ అబ్బాయికూడా దిగా డామెతో.

ఎంతో ఆధునికంగా ఉం దామె.

నడినెత్తిమీదికి సిగ, పెదవులకు రంగు, శంఖంలాంటి మెడలో ముత్యాల హారాలు, స్లీవ్ లెస్ బ్లవుజు, ఎత్తు మడమల జోళ్ళు. గాగుల్సు తీసి అంతా పరికించి చూసింది సీతాకోక చిలుక.

ముఖానికి పట్టిన చెమటను సుత రాంగా అద్దుకుంది కర్చీఫ్‌తో.

ఆమెకు ఉదయం నించీ తీరుబడి లేదు. మహిళా మండలి కార్యక్రమాలతో తలమున్క లవుతోంది.

సీతాకోక చిలుక పేరు ప్రమీలాదేవి. గొప్ప బిజినెస్ మాగ్నెట్ హరిప్రసాద్ భార్య.

ఆమెను చూసి బుల్లి తల్లి కళ్ళు వెలిగాయి. "అమ్మా! ధర్మం చెయ్యండి!"

ప్రమీలాదేవి ఛీత్కారంగా చూసిం దామె వైపు.

బుల్లితల్లి మనస్సు చివుక్కుమంది.

"మమ్మీ వాటర్!" అబ్బాయి ముద్దులు గునుస్తున్నాడు.

"ఒక్కక్షణం ఉండు, బబ్లూ! తరవాత కూల్ డ్రింగ్స్ తాగుదువుగాని."

ఆమె బిజీగా ఉంది. ఎవరికోసమో క్షణకాలం నిరీక్షించి షాపు వైపు నడిచిం దామె.

బుల్లితల్లిలో ఆశ చావలేదు. ఆమె వెనక్కే వెళ్ళింది. "అమ్మా! వో అయిదు పైసలు ధర్మం సెయ్యండి", గుంటడీవ లొట్టిపోతున్నాడు" అంది దీనంగా.

"నీకు సోడానీళ్ళు కావలసొచ్చాయా "ఛా ఛా!" అంటూ కసురుకుంది ప్రమీలాదేవి.

పిల్లాడి చెయ్యి పుచ్చుకుని లోపలికి అడుగుపెట్టింది.

"రండి రండి" అంటూ సాదరంగా ఆహ్వానించారు షాపువాళ్ళు.

కొత్తకొత్త డిజైన్లలో రంగు రంగుల చీరలెన్నో వచ్చా యా షాపులోకి.

గుట్టలు గుట్టలుగా పడుతున్నా యామె ముందు చీరలెన్నో.

"మమ్మీ వాటర్!" బబ్లూ మళ్ళీ అడిగేడు.

వాడికి నోరెండిపోతోంది.

"బాబూ నీళ్ళు కావాలా?" కూజా లోంచి నీళ్ళు వంచి ఇవ్వబోయాడు షాపువాడు.

"ఒద్దు!" మా బాబు ఫ్రిజ వాటరే కాని తాగడు" అంది.

షాపు యజమాని ఏదో స్ఫురించిన వాడిలా, రెండు కూల్ డ్రింక్స్ తెప్పించి ఇచ్చాడు.

ఎంతో దాహంగా ఉందేమో బబ్లూ గటగటా తాగాడు.

ప్రమీలాదేవి చీరలు సెలక్టుచేస్తోంది.

"మంచి పట్టుచీర కావాలి." ఇవన్నీ పాత వెరైటీలే!"

బబ్లూ హాయిగా కూర్చున్నాడు ఫాన్ క్రింద.

బుల్లితల్లి కళ్ళల్లో నీళ్ళూరు తున్నాయి.

బుడ్డిగాడు చొంగలు కక్కుతున్నాడు.

ప్రమీలాదేవికి చీరలు నచ్చడం లేదు. ఆమె అంతరంగం ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇవాళ మహిళా మండలిలో ప్రఖ్యాత రచయిత్రి భార్గవీ రాణిని సన్మానించబోతోంది తను. ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి భార్గవీరాణి. ఆమె రచనలు కన్నె పిల్లల హృదయాలను ఏ మధుర లోకాలకో తీసుకుపోతూ వుంటాయి. ఎన్నో నవలలు సినిమాలుగా రూపుదిద్దుకున్నాయి. అలాంటి భార్గవీ రాణిని ఒక ఖరీదైన పట్టుచీరతో సన్మా నించ బోతున్నారు తమ మహిళామండలి వాళ్ళు.

ప్రమీలాదేవికి చీరలు నచ్చలేదు.

తిరిగి వచ్చినప్పుడయినా ఐదుపైసలు ధర్మం చెయ్యకపోతుందా ఆ తల్లి" అని ఆశతో ఎదురుచూస్తోంది బుల్లి తల్లి.

ప్రమీలాదేవిది కీర్తిదాహం.

బబ్లూకి కూల్ డ్రింక్స్ కోసం ఏర్ప డిన దాహం.

బుడ్డిగాడి దాహం ప్రాణానికి సంబంధించినది.

చీరల కుప్పలను దాటుకుని బైటికి వచ్చింది ప్రమీలాదేవి.

షాపువాడు మనసులోనే తిట్టు కున్నాడు.

వాడికి అనవసరంగా ఐదు రూపా యలు నష్టం.

వాడి దాహం వేరు.

సేల్సు దాహం.

బుడ్డిగాడు మెలికలు తిరిగిపోతున్నాడు. వారిని దాటుకుంటూ వెళ్ళి కార్లో కూర్చుంది ప్రమీలాదేవి.

బుల్లితల్లి మనస్సు బాధతో మూలి గింది.

తను వాడి దప్పిక తీర్చలేదు.

"సిరూ గాలీ అందరి సొత్తూ అంటారు. కాని ఏది ఆ సమానత్వం?"

బుడ్డిగాడు ఒక్కసారి కాళ్ళుకొట్టు కుని ఆఖరి శ్వాస విడిచిపెట్టాడు.

గుండెలు పగిలేలా ఏడ్చింది బుల్లితల్లి.

"అయ్యో పాపం!" అంటున్నారు దారిన పొయ్యేవాళ్ళు. ఐదూ పదీ పైసలు గుడ్డమీద పడుతున్నాయి. అంత దుఃఖంలోనూ నవ్వు వచ్చింది బుల్లి తల్లికి.

మడిసి బతుకుండగా లేంది వచ్చినాక ఇత్తన్నారు డబ్బులు.

సీతాకోక చిలుక మళ్ళా తిరిగొస్తోంది కార్లో. వెయ్యి రూపాయల ఖరీదుపెట్టి కొన్న పట్టుచీర ఉంది ఆమె చేతుల్లో.

సాయంకాలం జరగబోయే సన్మానం మీదే ఉంది ఆమె ధ్యాస.

ఎండ తిరుగుముఖం పడుతోంది.

కారు రివ్వున తిరిగి వస్తోంది.

బుడ్డిగాడి శవాన్ని ఒళ్ళో పడుకో బెట్టుకుని రోదిస్తోంది బుల్లితల్లి.

అక్కడ కారుని ఆపించి వో ఐదు పైసలు గిరాటు వేసి, మళ్ళా కారు స్టార్టు చేయించింది ప్రమీలాదేవి అనబడే ఆ సీతాకోకచిలుక.

"ముందే ఆ ఐదుపైస లిస్తే?" ★